# తీయని మట్టి

**సృష్టిలో తీయనిదేది అన్నది సృష్ట్యాది నుంచీ ఉన్న ప్రశ్నే. ఈ ప్రశ్న కేవలం రక్త సంబంధాలకే పరిమితమైపోయింది. మధ్య మధ్య కొందరు దీనికి తాత్వికతను కూడా జోడించినప్పటికీ, చివరికి పుట్టిన గడ్డతో అనుబంధం కంటే తీయనిది లేదని అర్థమవుతూ వస్తోంది**

ఆ గేయం చదువుతుంటే శంకర్రావ్‌కి నవ్వొచ్చింది.

*అందాల చెలి కన్న*
*అపురూప స్నేహం కన్న*
*తీయని తేనెల కన్న*
*చిక్కటి అనుబంధం కన్న*
*మిక్కిలి తీయనిది మట్టియేనోయ్!*

ఈ గేయ రచయితెవరో గానీ కొంచెం పిచ్చి ఉన్నట్లుంది. అందమైన చెలి కన్నా మట్టి తీయనిదెలా అవుతుంది?

తనకు రాణి గుర్తుకొస్తేనే చాలు హృదయమంతా తీయని తలపులతో నిండిపోతుంది.

రాణితో గడిపే కొద్ది క్షణాలైనా మధురాతి మధురంగా గుండెల్లో నిలచిపోతాయి.

రాణి కోసం ఎదురుతెన్నులు చూడడంలో ఉన్న తీయదనం ఆమె కౌగిట్లో అనుభవించే తీయదనం కన్నా ఎక్కువా, తక్కువా అనేది ఎప్పటికీ తేలని తీపి విషయమే.

అలాంటిది ఈ గేయ రచయితెవరో మట్టే తీయనిదంటాడేమిటి? అసలెవరీ గేయం రాసింది?

పేరు చూశాడు శంకర్రావ్.

వి. సత్యం.

సరిగ్గా అప్పుడే ఆటో వచ్చి ఇంటి ముందాగింది.

గుండెలు ఆనందంతో వేగంగా కొట్టుకున్నాయ్.

రాణీయేనా?

ఇంచుమించుగా పరుగెడుతున్నట్లు బయటకు నడిచాడు.

రాణి ఆటోకి డబ్బిచ్చి లోపలకు వస్తోంది.

అబ్బ! ఎంత అందమైన నడక! ఎంత సెక్సీ రూపం! ఎంత తీయని చిరునవ్వు!

ఇంత అందమైన అమ్మాయి తనను ప్రేమించడం తన అదృష్టం కదూ!

"ఇంట్లో ఎవరూ లేరు. అందుకని వచ్చేశాను." కౌగిట్లో ఒదిగిపోతూ అంది.

అతని ఆనందానికి హద్దులు లేవు. ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్న ఏకాంతం-

"మావాళ్ళు నాకు పెళ్ళి చేయాలనుకుంటున్నారు." మత్తులో నుంచి కోలుకుంటూ అంది.

"మరేం చేద్దాం?"

"నువ్వొకసారి వచ్చి మా డాడీతో మాట్లాడాలి."

"ఈ పిలుపు కోసమే ఎదురు చూస్తున్నాను."

ఆ తరువాత సంఘటనలు వేగంగా జరిగిపోయాయి. తను రాణి ఇంటికి వెళ్ళాడు.

ఆమె తండ్రి తన బయోడేటా చూసి సంతృప్తి చెందాడు. కానీ, తన తల్లితండ్రులతో సమస్యలు తలెత్తాయి.

ఆమెవారికీ, తనవారికీ మధ్య తానూ, రాణీ నలిగిపోయారు. ఒక పరిస్థితిలో అసలు తామిద్దరూ ఒకటవగలరా లేదా అన్న అనుమానం కూడా కలిగింది. కానీ, ఇద్దరూ పెద్దలకు తెలీకుండా రహస్యంగా గుళ్ళో పెళ్ళి చేసుకున్నాక మళ్ళీ పెద్దలు దిగి వచ్చారు. అప్పుడు శాస్త్రయుక్తంగా వివాహం జరిగింది.

తానెప్పుడూ నవ్వుతూ అంటూ ఉంటాడు -

"చూడు నిన్నెంతగా ప్రేమిస్తున్నాను, అందుకే నిన్ను రెండుసార్లు పెళ్ళిచేసుకున్నాను."

"అప్పుడు రాణి కళ్ళల్లో మెరిసే ఆనందం, గర్వం చూసి తీరాల్సిందే. రాన్రానూ ఆమె కౌగిలి మరింత మృదుమధురమవుతోందే గానీ తగ్గడం లేదు.

అప్పుడప్పుడూ తనకింకా ఆ గేయం గుర్తుకొస్తూనే ఉంటుంది. "మిక్కిలి తీయనిది మట్టియేనోయీ."

ఏమైనా అర్థం ఉందా?

ప్రియురాలి కౌగిట్లో ఉన్న తీయదనానికి, మట్టికీ పోలికేమిటసలు?

సరిగ్గా పెళ్ళయిన సంవత్సరానికే కొడుకు పుట్టాడు.

ఆ తరువాత అతని జీవితం మలుపులు తిరగడం ప్రారంభించింది.

ఓ రోజు ఆఫీస్‌కెళ్ళేసరికి సిబ్బంది అంతా గుంపుగా నిలబడి కనిపించారు.

అందరి ముఖాల్లోనూ దిగులు, భయం, ఆవేదన.

"ఏం జరిగింది?" అడిగాడు శంకర్రావ్.

"ఎమ్.డి గారిని నక్సలైట్స్ హత్య చేశారు."

శంకర్రావ్ నిశ్చేష్టుడయ్యాడు.

అందరి గుండెల్లో రగులుకుంటున్న ప్రశ్నే తన గుండెలోనూ రగులుకుంది. మరి తమ కంపెనీ భవిష్యత్తేమిటి?

సుమారు నెల రోజుల తరువాత సమాధానం దొరికింది. కంపెనీ మూతపడుతోంది. ఎవరి దారి వారు చూసుకోవాలి. శంకర్రావ్‌కి చెడుకాలం ప్రారంభమైంది. ఉద్యోగాల వేట ఒకవైపు, ఇల్లు గడపడం మరోవేపు!

ఆ పరిస్థితుల్లో కనిపించాడు తన ఒకనాటి బెస్ట్ ఫ్రెండ్ గోపాల్రావ్. హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయి తనను వెతుక్కుంటూ వచ్చాడు. పరిస్థితి చూశాడు. తల్లడిల్లిపోయాడు.

"ఒరేయ్ శంకర్! డోంట్‌వర్రీ! నీకు మంచి జాబ్ దొరికేవరకూ నేను సపోర్ట్ చేస్తాను నిన్ను. నా దగ్గర బ్యాంక్ బ్యాలెన్స్ బాగానే ఉంది. కాకపోతే నువ్వొక్క ప్రామిస్ చేయాలి!"

"ఏమిటది?"

"నీకు నా దగ్గర డబ్బు తీసుకోవడానికి ఎలాంటి సంకోచమూ ఉండకూడదు. నీ సంసారంలో డబ్బుకోసం ఎక్కడా రాజీ పడకూడదు. హ్యాపీగా ఉండాలి మీరిద్దరూ. మనిషి ప్రెజర్‌లో పడితే మరింత కుంగిపోతాడు. నీ విషయంలో అది జరగకూడదు."

శంకర్రావ్‌కి కళ్ళవెంబడి నీళ్ళు తిరిగాయి. ప్రపంచంలో ఇంత గొప్ప స్నేహం ఉంటుందా? అదీ ఈ రోజుల్లో? ఇంత గొప్ప స్నేహితుడి రుణం తాను ఎలా తీర్చుకోగలడు?

గోపాల్రావ్ తన భుజం మీద చేయి వేశాడు ఆప్యాయంగా. "నీకంటే గొప్ప స్నేహితుడు నాకెవరున్నార్రా! మా ఫాదర్ పోయినప్పుడు ఆరు నెలలపాటు నాతోనే ఉండి, మా ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ అన్నీ సాల్వ్ చేశావు. మా వాళ్ళందరం నీకెంత రుణపడి ఉన్నామో నీకు తెలీదు." మాట్లాడుతూంటే అతని కళ్ళలో కూడా నీళ్ళు నిండినాయి.

అప్పుడనిపించింది- తనింతం కాలం రాణీ కౌగిలి ఒక్కటే తీయనిది అనుకున్నాడు. కానీ, అంతకంటే తీయనిది స్నేహం అని ఇప్పుడనిపిస్తోంది.

ఆ గండాల నుంచి జీవితం గట్టెక్కేసరికి రెండేళ్ళు పట్టింది. మళ్ళీ ఓ మంచి ఉద్యోగంలో చేరడంతో జీవితం మరో మలుపు తిరిగింది.

అప్పుడే తనకున్న ఒకే ఒక చెల్లెలు భర్తతో పాటు కెనడా వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిపోవడంతో చాలా రోజులు తాను మామూలు మనిషి కాలేకపోయాడు. చిన్నప్పటి నుంచీ చెల్లెలితో ఉన్న అనుబంధం ఇంకెవరితోనూ ఏర్పడలేదు. ఆమె కూడా తనను ఓ అన్నలాగా కాకుండా తండ్రిలాగా ప్రేమించేది. రోజుకొక్క సారైనా ఆమె ఇంటికి వెళ్ళి ఆమెతో మాట్లాడకపోతే మనసంతా ఏదో వెలితిగా ఉండేది.

ఆమె కెనడా వెళ్ళిన కొద్దిరోజుల వరకు తనకు భోజనం కూడా సయించలేదు. వారానికోసారి ఫోన్‌లో మట్లాడితే గానీ తిరిగి మామూలు మనిషి కాలేకపోయాడు. ఆ షాక్ నుంచి తేరుకోక ముందే గోపాల్రావ్‌కి ఢిల్లీ ట్రాన్స్‌ఫరైంది. ఇన్ని రోజులూ చెల్లెలు లేనిలోటు చాలావరకూ గోపాల్రావ్ కంపెనీలో మర్చిపోగలుగుతుండేవాడు.

ఇప్పుడిక ఆ అవకాశం కూడా పోయింది.

కన్నీళ్ళతో సెండాఫ్ ఇచ్చాడు శంకర్రావ్. రోజులు గడుస్తున్నకొద్దీ కొడుకు చదువు, ఉద్యోగం వేట లాంటి వ్యాపకాలతో బిజీ అయిపోక తప్పలేదు.

సడెన్‌గా గోపాల్రావ్ లేని లోటు, చెల్లెలు లేని లోటు కొడుకు ద్వారా తీరినట్లనిపించింది.

వాడు కొడుకులా కాక ఓ మంచిస్నేహితుడిలా అనిపించసాగాడు. దాంతో ఇద్దరి మధ్యా చిక్కటి అనుబంధం ఏర్పడింది.

ఆ తరువాత కొద్ది రోజులకే కొడుక్కి అమెరికాలో ఉద్యోగం రావడం, వెళ్ళిపోవడం జరిగిపోయింది.

దాంతో మళ్ళీ జీవితంలో నిస్తేజం!


రిటైర్ అయ్యాక కొత్త ప్రశ్నలు తలెత్తినాయి. తదుపరి జీవితం ఏమిటి? ఎక్కడ గడపాలి శేష జీవితం?

"అబ్బాయి అమెరికా వచ్చేయమని ఒకటే గొడవ చేస్తున్నాడుగా! వెళ్దామండీ" అంది రాణి.

అమెరికా వెళ్ళాలంటే ఎందుకో తనకు ఉత్సాహం కలగడం లేదు. కొడుకు పెళ్ళి కార్యక్రమం కూడా పూర్తయింది.

రాన్రానూ ఆమె కౌగిలి మరింత మృదుమధురమవుతోందే గానీ తగ్గడం లేదు.
అప్పుడప్పుడూ తనకింకా ఆ గేయం గుర్తుకొస్తూనే ఉంటుంది.
"మిక్కిలి తీయనిది మట్టియేనోయీ."
ఏమైనా అర్థం ఉందా?

చిత్రాలు: నర్సిం



"డాడీ, అత్త ఎలాగూ కెనడాలోనే ఉంది. నేనూ అమెరికాలోనే సెటిలయ్యే అవకాశం ఉంది. మీరూ, మమ్మీ ఎవరూ లేనట్లు ఎందుకిక్కడ? మన ఇల్లూ, సామాన్లూ అన్నీ అమ్మిపారేసి అక్కడికొచ్చేయండి, హ్యాపీగా ఉండవచ్చు" అన్నాడు కొడుకు.

"అవును మావయ్యగారూ. అత్తయ్యగారికి కూడా రావాలనే ఉంది. ఇక్కడ మీకింకెవరున్నారని?" కోడలు అంటోంది.

"నేను ఆలోచిస్తానా" అన్న మాటే తన జవాబు.

"ఓకే. మిమ్మల్ని బలవంత పెట్టడం నాకిష్టం లేదు. మీరు ఆలోచించాకే నాతో చెప్పండి. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫ్లైట్ టికెట్స్ పంపిస్తాను."

వాళ్ళిద్దరికీ సెండాఫ్ ఇచ్చి ఇంటికొస్తూంటే జీవితంలో సర్వస్వం పోగొట్టుకున్న ఫీలింగ్ కలుగుతోంది.

ఎందుకలా అనిపిస్తోంది? తానెందుకు వాళ్ళతో పాటు వెళ్ళలేకపోతున్నాడు?

కొద్దిరోజులపాటు స్నేహితులు, బంధువులు తనకు సలహాలు ఇస్తూనే ఉన్నారు. "కొడుకు అమెరికాలో, మీ సిస్టర్ కెనడాలో! నువ్విక్కడ ఎందుకున్నట్లు? ఇక్కడేముందని? ఆస్తులున్నాయా, పరిశ్రమలున్నాయా?"

రోజులు గడిచిపోతూనే ఉన్నాయి. రాణీకి అస్వస్థత ప్రారంభమైంది.

ఓరోజు రాణి అడిగింది: "ఓ వారం రోజులపాటు తీర్థయాత్రలు తిరిగివద్దాం! భవిష్యత్తులో ఈమాత్రం ఆరోగ్యం కూడా ఉంటుందో, లేదో?"

బహుశా జీవితంలో రాణి కోరిన మొదటి కోరికేమో! వివాహమైన తర్వాత ఇంతవరకూ ఒక్కరోజు కూడా నోరు తెరచి నాకిది కావాలని అడగలేదు.

వెంటనే నాలుగు రోజులపాటు తెలిసినవారిని సంప్రతించి ఏడెనిమిది పుణ్యక్షేత్రాలు చూడగలిగేట్లు ఒక టూర్ ప్లాన్ చేశాడు.

అవన్నీ చూడడం పూర్తయ్యేసరికి రాణి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించడం ప్రారంభమైంది.

హాస్పిటళ్ళు, డాక్టర్లు, మందులు, ఆపరేషన్...

ఓరోజు జ్వర తీవ్రతలోనే తనను దగ్గరకు పిలిచింది. మాట కూడా అతి కష్టంగా వస్తోంది.

"ఒకసారి అబ్బాయిని చూడాలని ఉందండీ! ఇంతకాలం వాడిని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక ఊరుకుండిపోయాను."

అలా అంటుంటే ఆమె బుగ్గల మీద నుంచి కన్నీరు దొర్లిపోతోంది.

శంకర్రావ్‌కి కూడా కన్నీరాగలేదు.

ప్రాణాలు పోతాయని రాణీకి సందేహం కలిగిందా? కానీ, డాక్టర్లు ఆమెకేమీ ప్రమాదం లేదని అంటున్నారుకదా!

పక్క రూమ్‌లో ఉన్న పేషెంట్ అన్నయ్య చెప్తుంటే అప్పుడు సందేహం మొదలైంది.


"ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇంతేసార్! మన దగ్గర మొత్తం డబ్బంతా లాగేసి, మనం అప్పుల పాలయ్యేవరకూ పేషెంట్ ఎంత దుఃస్థితిలో ఉన్నా కులాసాగానే ఉందని చెబుతారు. ఒకసారి మన దగ్గర ఒక్క పైసా కూడా లేదని తెలిసిందంటే, వెంటనే పేషెంట్ బతకదని చెప్పేసి ఇంటికి పంపించేస్తారు."

శంకర్రావ్‌కి భయం వేసింది.

ఒకవేళ రాణి పరిస్థితి నిజంగానే ప్రమాదకరంగా ఉంటే వెంటనే కొడుకుని పిలిపించడం ధర్మం.

రెండు రోజుల తరువాత బయలుదేరుతున్నట్లు చెప్పాడు కొడుకు. కానీ, ఆరోజు రాత్రికే ఆమె పరిస్థితి విషమించింది.

"నాకేమిటోగా ఉందండీ. ఇంక బతకనేమో అనిపిస్తోంది. జీవితం ఎప్పుడు గడిచిపోయిందో తెలీనంత ఆదరంగా చూసుకున్నారు నన్ను. మీ



చిన్నప్పుడు తన స్నేహ బృందం అంతా ఈ మట్టి దిబ్బమీదే ఆడుకునేవారు. పిచ్చుక గూళ్ళు, చెడుగుడు, కోతికొమ్మచ్చి, వెన్నెల రాత్రుళ్ళలో కూర్చుని కబుర్లు చెప్పుకోవడం- అంతా ఇక్కడే.

రుణం ఎలా తీర్చుకోగలనో తెలీదు. బహుశా ఇంకో జన్మలోనే కుదురుతుందనుకుంటాను."

"నువ్వేం గాబరా పడకు రాణీ! నువ్వు క్షేమంగా ఉంటావు."

"నాకలా అనిపించడం లేదు. ఏదీ మీ చేయి ఓసారి పట్టుకోనీండి!"

తన చేతిని పెదాలకు హత్తుకుందామె. కన్నీళ్ళు ఇంకిపోతున్నాయి. మాట తడబడుతోంది.

"ఒంటరిగా ఉండకండి. అబ్బాయి దగ్గర ఉంటేనే మంచిది."

ఆ తరువాత ఆమె మాటలు వినబడడం మానేసినాయి. డాక్టర్లు, నర్సులు హడావిడి పడుతున్నారు. ఆక్సిజన్ సిలిండర్ లాక్కొస్తున్నారు.

ప్రేక్షకుడిలా చూస్తుండిపోయాడతను.

ఆ తరువాత కొద్దిసేపటికి ఆమెలో కదలిక శాశ్వతంగా స్తంభించిపోయింది.

కొద్దిరోజుల్లో కార్యక్రమాలన్నీ పూర్తయినాయి.

మళ్ళీ తన భవిష్యత్తు ప్రశ్నార్థకం అయింది.

"డాడీ! ఇప్పుడింక మీరు మాతో రావలసిందే." కొడుకు తెగేసి చెప్పేశాడు.

ఆ రాత్రంతా ఎడతెరపి లేని ఆలోచన.

తెల్లవారు జాముకి గానీ ఆలోచనలు ఓ కొలిక్కి రాలేదు.

తాను అమెరికా వెళ్ళబోవడం లేదు. హైదరాబాద్‌లో కూడా ఉండబోవడం లేదు.

తన సొంత ఊరికి వెళ్ళిపోతాడు.

తాను పుట్టి పెరిగిన ఊరు.

ప్రతి పుట్టా, ప్రతి చెట్టూ అలనాటి జ్ఞాపకాల్ని వెలుపలకు తెచ్చే ఊరు.

తన తండ్రీ, తన తల్లీ, తన చెల్లెలూ, అలనాటి తన స్నేహితులూ- అందరినీ కళ్ళముందు నిలబెట్టే ఊరు.

తన తండ్రి అక్కడే చనిపోయాడు.

తన తల్లీ అక్కడే చనిపోయింది.

తానూ శేషజీవితం అక్కడే గడపాలి.

తానూ అక్కడే ఆఖరి శ్వాస వదలాలి.

కొడుకు తన మాటలు విని నిశ్చేష్టుడయ్యాడు. అదే రోజు అందరూ తమ ఊరికి చేరుకోవడం, వారం రోజులు దగ్గరుండి కొడుకే ఆ ఇంటిని రిపేరు చేయించి అన్ని సౌకర్యాలూ అమర్చడం, ఇద్దరు నౌకర్లను ఏర్పాటు చేయడం జరిగిపోయాయి. దూరపు బంధువులు తన బాధ్యత స్వీకరించడానికి సిద్ధపడ్డాక కొడుకు, కోడలు కన్నీళ్ళతో వెళ్ళిపోయారు.

కొత్త జీవితం ప్రారంభమైంది తనకు. పాత జీవితాన్ని నెమరు వేసుకునే కొత్త జీవితం.

సాయంత్రం తాను చదివిన ఎలిమెంటరీ స్కూలువైపు వాకింగ్‌కి బయల్దేరాడు. స్కూలుకిప్పుడు కొత్త భవనం వెలిసింది. కానీ, స్కూలు వెనుక ఇసుక దిబ్బలు, ఖాళీ భూమి అవి మాత్రం మారలేదు.

ఇసుక దిబ్బ ఎక్కాడు శంకర్రావ్.

చిన్నప్పుడు తన స్నేహబృందం అంతా ఈ మట్టి దిబ్బమీదే ఆడుకునేవారు. ఇక్కడే పిచ్చుక గూళ్ళు, ఇక్కడే చెడుగుడు, ఇక్కడే ఆ చెట్టుమీద కోతికొమ్మచ్చి, ఇక్కడే వెన్నెల రాత్రుళ్ళలో కూర్చుని కబుర్లు చెప్పుకునేవాళ్ళు.

శంకర్రావ్ గుప్పిట నిండా ఇసుక చేతిలోకి తీసుకున్నాడు. ఒక్కసారిగా ఒళ్ళు జలదరించినట్లయింది. ఆ ఇసుక స్పర్శలో కొన్ని వేల జ్ఞాపకాలు చుట్టుముట్టేసినాయి. అలా ఎంతసేపు కూర్చుండిపోయాడో తెలీదు. వెన్నెల విరగ కాస్తుండగా స్పృహలోకొచ్చాడు.

అవును, ఈ వెన్నెల కూడా తన జ్ఞాపకాలను తిరగతోడుతోంది. ఈ వెన్నెల, ఈ ఊళ్ళో తన ఇల్లు, ఈ ఊరి ఇసుక దిబ్బలు! అంతెందుకూ, వీటన్నిటినీ మించి ఈ ఊరి మట్టితోనే తన గత, ప్రస్తుత జీవితాలు ముడిపడి ఉన్నాయి. ఈ మట్టిలోనే తనవాళ్ళున్నారు. ఈ మట్టిలోనే తానూ కలసిపోవాలి.

అప్పుడు హఠాత్తుగా గుర్తుకొచ్చిందతనికి, ఎన్నో ఏళ్ళక్రితం మాగజైన్‌లో చదివిన గేయం.

"అందాల చెలికన్న, అపురూప స్నేహం కన్న, తీయని తేనెల కన్న, చిక్కటి అనుబంధం కన్న మిక్కిలి తీయనిది మట్టియేనోయీ."

శంకర్రావ్‌కి అంతకు ముందు పిచ్చాడు రాసినట్లు అనిపించిన ఆ గేయం ఓ మహా జ్ఞాని రాసిన గేయంలా అనిపించసాగిందిప్పుడు. చేతిలోకి ఇసుక తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నాడతను. ■